వేడుకగా కేసీఆర్ పుట్టినరోజు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు శనివారం ఘనంగా జరిగింది. పలు ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ నేతలు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

– కూకట్‌పల్లి/ఆల్విన్‌కాలనీ/మూసాపేట/ఓల్డ్ బోయిన్‌పల్లి



కేక్ కట్ చేస్తున్న చేవెళ్ల ఎంపీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు


శ్రీ రాజేశ్వరి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు వెంకటేశ్‌గౌడ్, రోజాదేవి, రంగారావు తదితరులు


వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను, కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శిరీష బాబూరావు తదితరులు

కూకట్‌పల్లి ఏసీపీకి శుభాకాంక్షలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఏసీపీగా నియమితులైన శ్రీనివాసరావును శనివారం ఏసీపీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, నాయకులు భాస్కర్, రమేశ్, జిమ్ గోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు శేరి సతీశ్‌రెడ్డి, సంజీవరావు, అనిల్‌రెడ్డి, రవి సాగర్, మహేశ్, రాజు, నితీష్ గౌడ్ తదితరులు ఏసీపీ శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు చెప్పారు.


ఏసీపీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన బాబూరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావును శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు రామోజు శివకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతూరి వెంకట్రావు, నాయకులు ఎన్‌ఎస్ రాజు, రాంబాబు, నాగేశ్వరరావు, హరిబాబు, శ్రీనివాసరావు, భీమ్ ప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

మూసాపేట: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్‌నగర్ సభ్యులు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అలివేలు మంగమ్మ మాట్లాడుతూ.. పరీక్షలు చేయించుకున్న విద్యార్థుల్లో సగం మంది విద్యార్థులకు కంటి చూపు లోపం ఉందన్న విషయం ఆవేదన కలిగిస్తోందన్నారు. పోషకాహార లోపం, స్మార్ట్ ఫోన్, టీవీలు ఎక్కువగా చూడటం వల్ల చూపు మందగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు జీవీ రమణారెడ్డి, శ్రీరామశాస్త్రి, ఆర్‌కే రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వాణి, మాలిక్, వినోద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


విద్యార్థులకు కంటి అద్దాలు అందజేస్తున్న ప్రతినిధులు



డ్రోన్.. అదిరెన్!

సాక్షి, సిటీబ్యూరో: గాల్లో సంచరించే డ్రోన్స్.. కళ్ల ముందు సాక్షాత్కరించాయి. నగరానికి చెందిన సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని కైత్లాపూర్ గ్రౌండ్‌లో నిర్వహించిన వైవిధ్యభరిత డ్రోన్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. దాదాపు అరగంటపైగా సాగిన ఈ షోలో సంస్థకు సంబంధించిన అనేక విశేషాలు ప్రదర్శించారు. అదే విధంగా సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెల్లరీ పేరిట ఆభరణాల ప్రదర్శన జరిగింది. బిగ్ బాస్ ఫేం జెస్సీ ఈ ర్యాంప్‌వాక్‌ను సమర్పించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎండీ ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ.. డ్రోన్ షో కోసం ఢిల్లీకి చెందిన సాంకేతిక నిపుణుల సారథ్యంలో 500కి పైగా డ్రోన్స్ వినియోగించామన్నారు. కార్యక్రమానికి ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సేవాలాల్ స్ఫూర్తిని కాపాడుకుందాం

కూకట్‌పల్లి: తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలో శనివారం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రమ్యా గ్రౌండ్ నుంచి జేఎన్టీయూ మీదుగా కమ్యూనిటీ పార్కు వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి.. అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాం నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ గిరిజన జేఏసీ నాయకుడు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్ పాల్గొన్నారు. జె.కృష్ణనాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆర్.శ్రీరాం నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడి హక్కులు సాధించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి కావొస్తున్నా గిరిజన శాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం తగదన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జర్పలా శివ, ఆర్.చిరంజీవి, ఉపాధ్యక్షులు కె.కృష్ణనాయక్, కూకట్‌పల్లి మండల నాయకులు ఆర్.శ్రీను, పి.గోపాల్, ఎ.లక్ష్మా, భోజ్యా, జానూ, భాష, మత్రు, బాలు, పి.శ్రీరాం పాల్గొన్నారు.



ఉత్సవంలో పాల్గొన్న నాయకులు

పుట్టినరోజు శుభాకాంక్షలు

ఆల్విన్‌కాలనీ: మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పుట్టిన రోజు సందర్భంగా ఆయన నివాసంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షుడు దేశెట్టి శివ శుభాకాంక్షలు తెలిపారు.



రోడ్లపైనే వాహనాలు

- మాదాపూర్ ఏరియాలో నిత్యం ట్రాఫిక్ జామ్
- పనికిరాని వాహనాలు సైతం రోడ్ల పక్కనే
- భవన నిర్మాణ సామగ్రి, వ్యర్థాలు రోడ్డుపైనే
- ఉద్యోగులు, పాదచారుల వెతలు


మాదాపూర్‌లోని చందానాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా ప్రాంతాలలో రోడ్లపై అస్తవ్యస్తంగా పార్క్ చేసిన వాహనాలు

మాదాపూర్: మాదాపూర్ ఐటీ ప్రాంతం కావడంతో రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. నిత్యం ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దీనికితోడు మాదాపూర్ ప్రాంతంలో రోడ్లపై వాహనాలు ఎక్కడపడితే అక్కడ అస్తవ్యస్తంగా నిలుపుతున్నారు. మాదాపూర్‌లోని చంద్రనాయక్ తండా, అయ్యప్పసొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా, సాయి నగర్ తదితర ప్రాంతాలలో రోడ్లపై వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతుండడంతో కార్యాలయాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఐటీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ప్రధాన రోడ్లపై బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నా పార్కింగ్‌కు స్థలం వదలక పోవడంతో వచ్చిన వారు రోడ్లపై పెడుతున్నారు.
- ఈ ప్రాంతంలో సెకండ్ హ్యాండ్ కార్ల స్టోర్‌లు ఎక్కువగా ఉండడంతో పాడైన వాహనాలను రోడ్ల పక్కన పెడుతున్నారు.
- కొంతమంది రైల్వే స్టేషన్‌కు, బస్టాప్‌లకు వెళ్ళి పనులయ్యాక రాత్రికి వచ్చి తీసుకు వెళుతున్నారు.
- ఇలా రోడ్లపై పెట్టిన వాహనాలను ట్రాఫిక్ అధికారులు పట్టించుకుపోవడంతో ఇది మరింత జఠిలంగా మారింది.
- అంబులెన్స్‌లు సైతం వెళ్లడానికి వీలు లేకపోవడంతో వెనుదిరిగి పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు.
- ఇక మాదాపూర్ పరిసర ప్రాంతాలలో ఎక్కువగా భవన నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఐరన్, ఇటుక, ఇసుక, సిమెంట్‌లను రోడ్లపై ఉంచడంతో రోడ్లు కుంచించుకుపోతున్నాయని, రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు.
- జీహెచ్‌ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు.


రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలపడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



అయ్యప్పసొసైటీ, చందానాయక్ తండాలో రోడ్లపై ఇసుక, ఐరన్, ఇటుకలు

పరీక్ష ఫీజుల చెల్లింపునకు గడువు పెంపు

మూసాపేట: ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువు ఈ నెల 21తో ముగుస్తుందని మూసాపేట ప్రభుత్వ పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బురాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతికి ఒక్కో సబ్జెక్టుకు రూ.25ల అపరాధ రుసుముతో ఈ నెల 27 వరకు, రూ.50ల అపారాధ రుసుముతో మార్చి 4వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు. ఇంటర్ ఒక్కో సబ్జెక్టుకు రూ.150ల చొప్పున మార్చి 4వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థుల ముందస్తు అరెస్ట్

గచ్చిబౌలి: చలో జన్వాడకు పిలుపున్చిన 15 మంది హెచ్‌సీయూ విద్యార్థులను ముందస్తుగా గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే జన్వాడలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఓ వర్గానికి మద్దతుగా హెచ్‌సీయూ విద్యార్థులు చలో జన్వాడకు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు విద్యార్థులను అరెస్ట్ చేశారు.

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో దళిత్ స్టూడెంట్స్ యూనియన్ (డీఎస్‌యూ) నాయకులను శనివారం అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారు డీసీపీ, సీఐకి జన్వాడ ఘటనపై బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో డీఎస్‌యూ హెచ్‌సీయూ అధ్యక్షుడు వెంకటాద్రి, కార్యదర్శులు కమలాకర్, ఉమేష్, మేఘన, వర్ధన్, తేజ, కవిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

25న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

హఫీజ్‌పేట్ : మియాపూర్ గాయత్రీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 తేదీన 13వ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను మియాపూర్ జనప్రియ అపార్టుమెంట్స్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి మూర్తి శనివారం పేర్కొన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు 99483 21233, 79814 13159లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మాదాపూర్: ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని పత్రికనగర్ కాలనీలో రూ.28 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను శనివారం ఆయన ప్రారంభించారు. కెమెరాల ఏర్పాటుతో కేసుల పరిష్కారం సులువు అని తెలిపారు. అన్ని కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎమ్మెల్యే ఫండ్ ద్వారా 1 కోటి రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఇక్బాల్, పత్రికనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, చంద్రకాంత్‌రావు, నాగేశ్వర్‌రావు, రవికుమార్, నారాయణ, పద్మజ, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, రమేష్‌రెడ్డి, రామకోటయ్య, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



మహిళా సాధికారత సాధించాలి


మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సనత్‌నగర్: మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజం గర్వించేస్థాయికి ఎదగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా బేగంపేట మయూరి మార్గ్‌లో శనివారం 40 మంది మహిళలకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కొనుగోలు చేసిన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు నేడు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలన్నారు. కుట్టు మిషన్ల ద్వారా తాము నేర్చుకున్న విద్యలో మరింతగా రాణించి ఆర్థికంగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తాను ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. బేగంపేట డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తిచేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళా సాధికారత సాధించాలనే ఉద్దేశంతోనే వారి ఉపాధి కోసం కుట్టుమిషన్లను పంపిణీ చేశామన్నారు. కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి, నాయకులు శ్రీహరి, సురేష్ యాదవ్, రాజయ్య, నరేష్, సత్యనారాయణ, సామల పాండు, నారాయణ తదితరులున్నారు.

ఎంపీ రేణుకా చౌదరిని కలిసిన నేతలు

ఆల్విన్‌కాలనీ: రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన ఎంపీ రేణుక చౌదరిని శనివారం కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, చంద్రమౌళి, వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఉన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి: రాజ్యసభ సభ్యురాలిగా ఎంపికైన రేణుక చౌదరిని శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



రేపటి నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగానగర్ శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని శ్రీ సద్గురు షిర్డి సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవం ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణ అధికారి జీఏకే కృష్ణ, చైర్మన్ వీఏవీ సత్యనారాయణ శనివారం ఓ ఒక ప్రకటన విడుదల చేశారు. 19వ తేదీన సోమవారం కాగడ హారతి, నిత్యారాధన, సాయినాథునికి పంచామృతాభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, అర్చన, సాయిదత్త మూలమంత్ర ఆహ్వానం, మధ్యాహ్న హారతి, సంధ్యా హారతి, కలశారాధన ఉంటాయి. రెండో రోజు(20వ తేదీ) మంగళవారం ముగింపు సందర్భంగా కాగడ హారతి, శతకటాభిషేకం, అలంకరణ, అర్చన, సామూహిక శ్రీ సత్యదేవుని వ్రతం, మధ్యాహ్న హారతి, భక్తులకు మహా అన్నదానం ఉంటుందన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న శిరీష సత్తూర్

ఆల్విన్‌కాలనీ: తులసినగర్‌లోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు మరింత మంచి జరగాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని భగవంతుడుని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీలోని మహిళలకు పసుపు, కుంకుమ అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గోపి, శ్రీనివాస్, రమేశ్, రాజు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ తరగతులు


విద్యార్థులకు సూచనలిస్తున్న అభిషేక్

కూకట్‌పల్లి: భారత్ వికాస్ పరిషత్ పాఠశాలలో శనివారం కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షల భయం పోగొట్టేందుకు రిసోర్స్ పర్సన్ అభిషేక్ సింగంశెట్టి ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమయ పాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శివరాత్రి యాదగిరి, అధ్యక్షుడు అనిల్‌కుమార్, కమలాకర్, రవిబాబు, సుకృత్‌కుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, బీఎస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు

మూసాపేట: తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన హజ్మతుల్లా హుస్సేనీ ఖాన్‌ను శనివారం మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు షేక్ మోసిన్, ఎండీ నయీం, ఎండీ అస్లాం, సోఫీ, ఫిరోజ్ తదితరులున్నారు.



ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



కూకట్‌పల్లి: హైదర్‌నగర్‌లోని రవీంద్రభారతి స్కూల్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ ప్రొఫెసర్ ఏవీ సుబ్బారావు, ఇక్రిశాట్ సైంటిస్ట్ అనిల్, శోభన్ హాజరై విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలను తిలకించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రియేటివ్ స్క్వేర్‌లో చిన్నారుల సందడి

రాయదుర్గం: ప్రస్తుత స్క్రీన్‌లు, డిజిటల్ కంటెంట్ యుగంలో పిల్లలకు ఆరోగ్యకరమైన వ్యక్తిత్వ నిర్మాణం ఎంతైనా అవసరమని ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ శ్రీదేవిప్రసాద్ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో పిల్లల ఆరోగ్యకరమైన వ్యక్తిత్వ నిర్మాణానికి సరదాగా ఆట ఆధారిత అభ్యాస ప్రాంతం 'క్రియేటివ్ స్క్వేర్'ను శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చాలా మంది పిల్లలు వ్యక్తిత్వంలో, ఎదుగుదల, ఆరోగ్య రుగ్మతలలో చాలా తేడాలు కనిపిస్తున్నాయన్నారు. పిల్లల కోసం శంకర్ ఫౌండేషన్ పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం అభినందనీయమన్నారు. ప్రస్తుతం పిల్లలు మొబైల్‌ఫోన్స్ చూస్తూనే ఉండటం, ఏపని చేయాలన్నా బద్ధకంగా ఉండడం కనిపిస్తోందన్నారు. దీన్ని తల్లిదండ్రులు సాధ్యమైనంత వరకు తగ్గించేలా చూడాలన్నారు. పిల్లల అభ్యాసన సామర్థ్యాలతో సంబంధం లేకుండా పిల్లల మొత్తం అభివృద్ధి కోసం విభిన్న భావనలను న్యూరో డైవర్జెంట్ ఉపయోగించే కార్యక్రమాలను ప్రస్తుతం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE-CUM-II ADDL. MSJ-CUM-PRINCIPAL FAMILY COURT:: MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT KUKATPALLY

O.S.NO. 122 OF 2023

BETWEEN:

Smt. Pinnamaraju Subba Lakshmi and 2 others ... PLAINTIFFS

AND

1.The Manda Revenue Officer, Balanagar Mandal, Medchal Malkajgiri District.

2.ALLCONCERNED ...DEFENDANTS

The public in general are hereby informed that (1) Smt. Pinnamaraju Subba Lakshmi, (2) Pinnamaraju Srinivasa Raju and (3) Smt. Uma Srividya Rudraraju has filed the above suit to declare them as Legal heirs of deceased Late Pinnamaraju Satyanarayana Raju, in respect of the property Plot No: B-3, admeasuring 2428 Sq. Yds., equivalent to 2030 Sq.Mtrs., situated at Balanagar Mandal, Medchal Malkajgiri District or any other movable or immovable properties standing on his name.

The above suit stands posted On 06-03-2024 for appearance of defendents. If anybody is having any dispute/ objection they may appear before the above court i.e., III Addl. District & Sessions Judge-Cum-II Adc., MSJ-Cum-Principal Family Court, Medchal-Malkajgiri District at Kukatpally and submit your grievances.

// by order of the court //

(G. SHANTI),-Advocate
COUNSEL FOR PLAINTIFFS
Prashanth Nagar, Kukatpally,Hyderabad -72
Ph: 9849619000